# గోల్డ్ అనలైజర్ కారామీటర్ రూపొందించిన క్వాంటమ్

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఆగస్టు 5: జువెల్లరీ రంగంలో బంగారం నాణ్యతను విశ్లేషించే పరికరాలను తయారు చేస్తున్న సంస్థ క్వాంటమ్ ఇక్విప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ తాజాగా కారామీటర్ ఒఆర్‌వి సూపర్ గోల్డ్ అల్లాయ్ అనలైజర్‌ను తయారు చేసింది. అధిక రిజల్యూషన్‌తో కూడిన సిలికాన్ డ్రిఫ్ట్ డిటెక్టర్‌తో తయారు చేసిన అనలైజర్ జువెల్లరీ రంగంలో బంగారం నాణ్యతను విశ్లేషించేందుకు వినియోగిస్తున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. బంగారమే కాకుండా సిల్వర్, ప్లాటినమ్‌ల నాణ్యతను విశ్లేషించేందుకు ఉపయోగపడుతుందని తెలిపింది. ప్రస్తుతం రాజస్థాన్‌లో జువెల్లరీ రంగం అవసరాలను కారామీటర్ తీరుస్తోందని స్పష్టం చేసింది. కారామీటర్‌ను ఈ నెల 23 నుంచి 27 వరకు ముంబయిలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగే ఐఐజెఎస్ 2012 జువెల్లరీ షోలో ప్రదర్శించనున్నట్లు తెలిపింది.